నిముషాలలో ఉపశమనాన్నిచ్చే స్పెషలిస్ట్.



సారిడన్.
మీ తలనొప్పికి స్పెషలిస్ట్.

సహజమే కదా! మీరు కోరి నమ్మేది ఒక మంచి స్పెషలిస్టును. మీరు బాధలో ఉన్నప్పుడల్లా త్వరగా పనిచేసి, నమ్మకంగా ఉపశమనాన్నిచ్చే శక్తి గల స్పెషలిస్టును.

అచ్చం సారిడన్‌లాంటి స్పెషలిస్టును, అందుకే సారిడన్‌కు మేమిచ్చిన పేరు తలనొప్పి స్పెషలిస్ట్. తలనొప్పి విషయంలో అనుభవశాలియైన ప్రపంచ ప్రసిద్ధ స్పెషలిస్ట్.

సారిడన్. ఒక మంచి స్పెషలిస్ట్ వంటిది. ఒక్కటి చాలు.

ఇప్పుడు కొత్త ప్యాక్‌లో

HTA 1124

గీత్‌మాల క్యాసెట్ గెలుచుకున్న కాలమ్ దాటని కథ

అమ్మా! ఆకలేస్తోందే!

.....

ఈ రోజు కూడా అన్నం పెట్టవా?

.....

బియ్యం ఐపోయాయా?

.....

ఆరేళ్ళ పాప మాటలు నూతిలోంచి వస్తున్నట్టు వున్నాయి. పాప అన్నం తిని రెండు రోజులైంది.

అనూరాధ ఆలోచిస్తోంది.

'కడుపు నిండా తిండి పెట్టలేని తాను పాపకు జన్మనిచ్చి తప్పు చేసిందా?'

అనూరాధ తొలిసారిగా తనను తాను నిందించుకుంది.

పాప మూడు ప్రశ్నలకు మౌనమే సమాధానమైంది. ఇరుగు పొరుగు వారిని పూట బియ్యం అప్పడగటానికి అభిమానం అడ్డు వస్తోంది.

'తను వళ్ళు కొవ్వెక్కి (?) 'లేచిపోయి' వచ్చినదాన్నని వాళ్ళకి చులకన.

'తాను రాధాకృష్ణను ప్రాణ సమానంగా ప్రేమించిన విషయం ఈ అమ్మలక్కల కేం తెలుసు?

పిడికెడు బియ్యం

'కాని, రాధాకృష్ణ ఎంత నమ్మక ద్రోహం చేశాడు!

పెళ్ళి పేరు చెప్పి గడప దాటించి తాళి కట్టకుండానే తల్లిని చేసి రాత్రికి రాత్రి పరారైపోయాడు.

పిరికి సన్నాసి! బహుశా తాను అబార్షనో, ఆత్మహత్యో చేసుకోవాలని భావించి వుంటాడు... ...'

అనురాధ ఆలోచనల నుంచి తేరుకుంది.

'ఈ రోజు ఎలాగైనా పిడికెడు బియ్యం సంపాదించాలి.

పాపకు అన్నం పెట్టాలి!'

పది నిమిషాల్లో ఒక నిర్ణయానికి వచ్చి బట్టలు మార్చుకొని తాను తెలియని బియ్యం కొట్టుకు వెళ్ళింది.

ఐదారు రకాల బియ్యం వున్నాయి.

క్వింటాళ్ళలో వాటి ధర అడిగి తెలుసుకుంది. పెద్ద బేరం అని షాపు వాళ్ళు పొంగిపోయారు.

"ఇంటి దగ్గర చూపించాలి-అన్ని రకాలు శాంపిల్స్ ఇవ్వండి" అంది.

ఒక్కొటి సుమారు అర్ధ గుప్పెడు బియ్యంతో ఆరు శాంపిల్స్ పొట్లాలు తీసుకుని ఇంటిదారి పట్టింది.

ఇంటికొచ్చాక అన్నీ ఏకం చేస్తే పిడికెడు బియ్యం అయ్యాయి.

'అమ్మయ్య! ఈ రోజు పాపకు అన్నం పెట్టగలను' అనురాధ నిట్టూర్చింది.

— పుట్టా లక్ష్మి